# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 10 సంచిక :128 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: మంగళవారం 22-07-2025 | పేజీలు:4 వెల: 2.00


## జైలు అంటే శిక్షించే సంస్థ కాదు..

చర్లపల్లి,కేంద్ర కారాగారం అంటే శిక్షించే సంస్థ కాదని, శిక్షణ ఇచ్చే సంస్థగా గుర్తింపు ఇవ్వడానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి ప్రముఖంగా ఉంది. చర్లపల్లి కేంద్ర కారాగారంలో ఆదివారం ప్రొఫెసర్ రామిరెడ్డి మెమోరియల్ యాక్టివిటీస్‌లో భాగం బీఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఖైదీల కోసం లీగల్ రైట్స్ అండ్ పర్సనాలిటి డెవలప్‌మెంట్ అంశంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి యుగంలో విద్య అందరికి అవసరమని, సమాజ అభివృద్ధి కోసం అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కృషి చేస్తుందన్నారు. కేంద్ర కారాగరంలో శిక్ష అనుభవించే ఖైదీలకు విద్యను కృషి చేస్తున్నామని ఆయన చెప్పారు. అకాడమీ డైరెక్టర్ ప్రొఫెసర్ పుష్ప చక్రపాణి మాట్లాడుతూ.. క్షణికావేశంలో చేసిన తప్పులను ఖైదీలు సరిదిద్దుకొని విద్యను అందించాలని సూచించారు. జైలు జీవితం అనంతరం ఖైదీలకు విద్య ఎంతగానో ఉపయోగపడుతుంది.కేంద్ర కారాగారం సూపరింటెండెంట్ శివకుమార్‌గౌడ్ మాట్లాడుతూ... కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవిస్తున్న ఖైదీల సంక్షేమానికి జైళ్ల శాఖ కృషి చేస్తుందని,

## ప్రపంచం దృష్టి మొత్తం మేడిన్ ఇండియా ఆయుధాలపైనే : ప్రధాని మోదీ




ఆపరేషన్ సిందూర్ తో మన దేశ సైనికుల సత్తా ప్రపంచం మొత్తం చూసిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. నేటి నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం అయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సమావేశాలు ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఆవరణలో ప్రధాని మీడియాతో మాట్లాడారు. వర్షాకాల సమావేశాలు ఫలప్రదం కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌లో మన సైనికులు వందశాతం లక్ష్యాలను సాధించినట్లు చెప్పారు. కేవలం 22 నిమిషాల్లోనే ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసినట్లు గుర్తు చేశారు. ఈ ఆపరేషన్‌తో మన సైనిక సామర్థ్యం, గొప్పతనం ప్రపంచం మొత్తం చూసిందన్నారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా మేడిన్ ఇండియా ఆయుధాల గురించే మాట్లాడుతోందన్నారు. ఉగ్రవాదాన్ని, నక్సలిజాన్ని నిర్మూలించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ప్రధాని పేర్కొన్నారు. 'ఆపరేషన్ సిందూర్' విజయం గురించి మన దేశ ఎంపీలు ప్రపంచంలోని వివిధ దేశాల్లో పర్యటించి వివరించారని మోదీ గుర్తు చేశారు.పాక్ దుష్ట చర్యలను అంతర్జాతీయంగా ఎండగట్టినట్లు చెప్పారు. తుపాకులు, బాంబులు ఉన్నా మన రాజ్యాంగం ముందు నిలబడలేకపోయాయని స్పష్టంచేశారు. ఈ వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో 'ఆపరేషన్ సిందూర్' విజయంపై వేడుక చేసుకోవాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. దేశ ప్రయోజనాల విషయంలో రాజకీయ పార్టీలూ, ప్రతీ ఒక్కరూ ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు.ఈ సందర్భంగా భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా అంతరిక్ష యాత్ర గురించి కూడా ప్రధాని మోదీ ప్రస్తావించారు. శుభాన్షు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లి రావడంపై మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఐఎస్ఎస్‌లో మన జాతీయ జెండా ఎగరడం దేశ ప్రజలందరికీ గర్వకారణం అని కొనియాడారు. ఇక రైతుల జీవనోపాధి, దేశ ఆర్థిక వ్యవస్థ వర్షాలపై ఆధారపడి ఉందన్నారు.

## నాయకులు మాట్లాడే భాషను ప్రజలు ఛీదరించుకుంటున్నారు: మండలి ఛైర్మన్



రాజకీయ నాయకులు మాట్లాడే భాష వింటున్న ప్రజలు ఛీదరించుకుంటున్నారని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. రాజకీయాల్లో భాషా వ్యవహారం పూర్తిగా దిగజారిందని అసహనం వ్యక్తం చేశారు. ప్రతి నాయకుడు ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా నాయకులు మాట్లాడే భాష మార్చుకోవాలని సూచించారు. తద్వారా తమ గౌరవాన్ని నిలుపుకోవాలని చెప్పారు. నల్లగొండలోని తన క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. నాయకులు ఇప్పటికైనా తమ భాషను మార్చుకోవాలన్నారు. %ఉచిత పథకాలు రాష్ట్ర, దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నాయని చెప్పారు. అందువల్ల ఉచితాలను నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు. లేనట్లయితే దేశ ఆర్థిక వ్యవస్థ నలిగిపోతుందని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా అవినీతి రోజురోజుకు పెరిగిపోతున్నదని తెలిపారు. ఎన్నికల ఖర్చులపై నియంత్రణ లేకపోవడమే అవినీతి పెరుగుదలకు ప్రధాన కారణమన్నారు. ఈ విషయంలో సుప్రీంకోర్టు, ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకోవాలని వ్యాఖ్యానించారు. బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణ రాష్ట్రానికి నష్టం జరుగుతుందని చెప్పారు. ఈ విషయంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. నేతల మధ్య పరస్పర దాడులు మంచివికాదని, సభ బయట సభ్యుల మధ్య జరిగే దాడులపై చట్టం తన పని తాను చేసుకుపోతుందని వెల్లడించారు.

## ఈడీపై సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు..!



**రాజకీయ పోరాటాలు మీకెందుకు..**

**ఈడీపై సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు..!**

కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీపై సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కేసులో కర్నాటక సీఎం సిద్ధరామయ్య సతీమణి బీఎం పార్వతి, రాష్ట్రమతి బైరతి సురేశ్‌లకు జారీ చేసిన సమన్లు కర్నాటక హైకోర్టు రద్దు చేసింది. హైకోర్టు ఆదేశాలను ఈడీ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. పిటిషన్‌ను పరిశీలించిన సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసును విచారించడం ఏమాత్రం ఇష్టం లేదని బెంచ్ స్పష్టం చేసింది. ఈడీని ఎందుకు రాజకీయ పోరాటలకు ఉపయోగిస్తున్నారంటూ ఘాటుగా ప్రశ్నించింది. %రాజకీయ యుద్ధాలను ఓటర్ల ముందు జరగనివ్వాలి అని సొలిటర్ జనరల్‌తో సీజేఐ అన్నారు. 'మిస్టర్ రాజు దయచేసి మమ్మల్ని నోరు తెరవమని అడకండి. లేకపోతే మేం ఈడీ గురించి కొన్ని కఠినమైన వ్యాఖ్యలు చేయాల్సి వస్తుంది. దురదృష్టవశాత్తు నాకు మహారాష్ట్రలో కొంత అనుభవం ఉంది. మీరు దేశవ్యాప్తంగా ఈ హింసను కొనసాగించరు. ఓటర్ల ముందు ఈ రాజకీయ యుద్ధాలు జరగనివ్వండి. మిమ్మల్ని (ఈడీ) ఎందుకు.. ఉపయోగిస్తున్నారు? సింగిల్ జడ్జి అనుసరించిన నిర్ణయంలో ఎలాంటి లోపాలు కనిపించడం లేదు. విచిత్రమైన వాస్తవాలు, పరిస్థితుల్లో దాన్ని తోసిపుచ్చుతున్నాం' అంటూ సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

## ముంబైని ముంచెత్తిన భారీ వర్షం..



ముంబై ని భారీ వర్షంముంచెత్తింది. రాత్రి నుంచి కురిసిన ఎడతెరిపి లేని వర్షానికి నగరం మొత్తం స్తంభించిపోయింది. చాలా ప్రాంతాలు నీట మునిగాయి. రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రధాన రహదారులన్నీ నదులను తలపిస్తున్నాయి. అంధేరిలో రద్దీగా ఉండే సబ్‌వేలు సహా లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీట మునిగాయి. దీంతో అంధేరీ సబ్‌వే ని అధికారులు మూసివేశారు. ముంబై, రాయ్‌గఢ్‌లో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మేరకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. థానే, పాల్ఘర్‌లో కూడా భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఈ మేరకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది. రానున్న 24 గంటల పాటు ముంబై, కొంకణ్‌లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఐఎండీ హెచ్చరికలతో అధికారులు అప్రమత్తమయ్యారు. ముంబై సమీప ప్రాంతాల ప్రజలు సముద్ర తీరానికి వెళ్లొద్దని హెచ్చరించారు. అనవసర ప్రయాణాలను రద్దు చేసుకోవాలని సూచించారు.భారీ వర్షాలు విమాన రాకపోకలపై కూడా తీవ్ర ప్రభావాన్ని చూపాయి. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఇండిగో, స్పైస్‌జెట్ సహా పలు విమానయాన సంస్థలు తమ ప్రయాణికులకు కీలక అడ్వైజరీ జారీ చేశాయి. భారీ వర్షం కారణంగా నగరంలో ట్రాఫిక్ సమస్యలు ఉన్నాయని.. ప్రయాణికులు షెడ్యూల్ టైమ్ కంటే కాస్త ముందే ఎయిర్‌పోర్ట్‌కు చేరుకోవాలని సూచించాయి.

## ఎన్నికల్లో అక్రమాలు.. అమెరికా మాజీ అధ్యక్షుడు ఒబామా అరెస్ట్..



అధ్యక్ష ఎన్నికల్లో భారీగా అక్రమాలకు పాల్పడినట్లు అమెరికా మాజీ ప్రెసిడెంట్ బరాక్ ఒబామాపై సంచలన ఆరోపణల వేళ.. డొనాల్డ్ ట్రంప్ పోస్ట్ చేసిన ఓ వీడియో తీవ్ర చర్చనీయాంశమైంది. ఎఫ్‌బీఐ అధికారులు ఒబాను అరెస్టు చేసినట్లు ఏఐ వీడియోను తన సామాజిక మాధ్యమం ట్రూత్‌లో పోస్టు చేశారు. చట్టానికి ఎవరూ అతీతులు కాదని పేర్కొన్నారు.

%ఓవల్ ఆఫీసులో ట్రంప్‌తో భేటీ అయిన సందర్భంలో మాజీ అధ్యక్షుడు ఒబామాను ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అధికారులు అరెస్టు చేసినట్లుగా ఆ వీడియో ఉంది. ఒబామా చేతుల్ని వెనక్కి విరిచి మరీ అధికారులు బేడీలు వేసినట్లుగా దానిని రూపొందించారు. ఆ సమయంలో ట్రంప్ నవ్వుతూ కనిపించారు. అనంతరం ఖైదీ దుస్తుల్లో ఉన్న ఒమాబా కటకటాల్లో ఉన్నట్లుగా అందులో చూపించారు. ఆ వీడియోలో తొలుత ఒబామా మాట్లాడుతూ.. చట్టానికి అధ్యక్షుడు అతీతుడే అన్నట్లుగా ఉంది. ఆ వెంటనే పలువురు రాజకీయ నేతలు చట్టం కంటే ఎవరూ ఎక్కువ కాదు అని పేర్కొన్నట్లు ఉంది. ప్రస్తుతం ఈ వీడియో తెగ వైరల్ అవుతున్నది.

బరాక్ ఒబామాపై అమెరికా నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసీ గబ్బార్డ్ గతవారం సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. 2016 ఎన్నికల్లో ట్రంప్ విజయం సాధించిన తర్వాత ఒబామా ప్రభుత్వం కుట్రలకు తెర తీసిందని, ఆయనన పాలనను నియంత్రించేందుకు ఆయన సన్నిహిత వర్గాలు అసత్య ప్రచారం చేశాయని పేర్కొన్నారు. రష్యా ఎన్నికల జోక్యంపై కల్పిత ఇంటెలిజెన్స్ నివేదికలు తయారు చేయించారని, తద్వారా ట్రంప్ అధ్యక్ష పదవికి అర్హత లేదని చూపించే ప్రయత్నం చేశారన్నారు. దీనికి సంబంధించి తనవద్ద సాక్ష్యాధారాలున్నాయని, వాటిని అమెరికా న్యాయవిభాగానికి (%ఖూ ఐవ-జూఖతీఎవత్ శీట జీబిరఅఎవ%) సమర్పించినట్లు వెల్లడించారు. తులసి ఆరోపణలు చేసిన మరుసటి రోజే ట్రంప్ ఏఐ వీడియో సోషల్ మీడియాలో పోస్టు చేయడం గమనార్హం.

## విమాన ప్రమాదంపై పార్లమెంట్‌లో కేంద్ర మంత్రి కీలక ప్రకటన



గత నెల అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటనపై కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు పార్లమెంట్‌లో కీలక ప్రకటన చేశారు. ప్రమాద ఘటనపై ప్రాథమిక నివేదిక వచ్చిందని.. దాన్ని పరిశీలిస్తున్నట్లు చెప్పారు. తుది నివేదిక వచ్చాకే ప్రమాద ఘటనపై మరిన్ని వివరాలు తెలుస్తాయన్నారు. అయితే, ఈ ఘటనపై విదేశీ మీడియా అసత్య ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు సొంత అభిప్రాయాలు చెప్పడం సరికాదన్నారు. రాజ్యసభలో రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. 'ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై నిబంధనల ప్రకారమే దర్యాప్తు చేపట్టాం. అంతర్జాతీయ ప్రొటోకాల్ ప్రకారమే దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ఘటనపై విదేశీ మీడియా అసత్య ప్రచారం చేస్తోంది. ఇప్పటికే ప్రాథమిక నివేదిక వచ్చింది. తుది నివేదికలో మరిన్ని వివరాలు తెలుస్తాయి. బ్లాక్‌బాక్స్ దెబ్బతిన్నా డేటాను రిట్రీవ్ చేశాం. బ్లాక్‌బాక్స్‌ను తొలిసారి డీకోడ్ చేయగలిగాం. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరకుండా చర్యలు తీసుకుంటున్నాం. విమానాశ్రయాల అభివృద్ధి, విస్తరణకు చర్యలు చేపట్టాం. సిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. 90 శాతం వరకు పోస్టులు భర్తీ జరిగేలా చేస్తాం' అని రామ్మోహన్ నాయుడు తెలిపారు.

## తమిళనాడు సీఎం స్టాలిన్‌కు అస్వస్థత.



తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఉదయం మార్నింగ్ వాక్ సమయంలో అస్వస్థతకు గురైనట్లు తెలిసింది. దీంతో కుటుంబ సభ్యులు సీఎంను అన్నా సలైలోని గ్రీమ్స్ రోడ్డులోని అపోలో హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ సీఎంకు చికిత్స కొనసాగుతోంది.

%'సోమవారం ఉదయం మార్నింగ్ వాక్ చేస్తున్న సమయంలో సీఎంకు కళ్లు తిరగడంతో ఆసుపత్రికి తీసుకొచ్చారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉంది. వైద్యులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. అవసరమైన అన్ని పరీక్షలు చేస్తున్నాం' అని అపోలో హాస్పిటల్స్ మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ బీజీ తెలిపారు. ఈ మేరకు సీఎం ఆరోగ్యంపై హెల్త్ బులెటిన్ విడుదల చేశారు.

## విరిగిపడ్డ కొండచరియలు.. పలువురికి గాయాలు



జమ్ము కశ్మీర్ లోని రియాసి జిల్లాలో గల పవిత్ర మాతా వైష్ణో దేవి ఆలయానికి వెళ్లే మార్గంలో సోమవారం ఉదయం భారీ కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో పలువురు భక్తులు గాయపడ్డారు. బంగంగా ప్రాంత సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. జమ్ము కశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు కత్రా నుంచి భవన్‌కు వెళ్లే పాత యాత్ర మార్గంలోని బంగంగా ప్రాంతం గుల్షన్ కా లంగర్ వద్ద ఉదయం 8 గంటల సమయంలో కొండచరియలు ఒక్కసారిగా విరిగిపడ్డాయి. ఈ ఘటనలో దాదాపు 10 మంది భక్తులు గాయపడ్డారు. ఈ మార్గం యాత్రికులకు అత్యంత ప్రజాదరణ పొందిన, పురాతనమైన మార్గాల్లో ఒకటి. రోజూ వేలాది మంది యాత్రికులు ఈ మార్గం గుండా ప్రయాణిస్తారు. ఈ ఘటన తర్వాత ఈ మార్గంలో రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. ప్రమాద సమాచారం అందుకున్న రెస్క్యూ టీమ్ వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టింది. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించింది. మరోవైపు శిథిలాల కింద ఇంకెవరైనా చిక్కుకుపోయారా అన్న అనుమానంతో అక్కడ గాలింపు చేపడుతున్నారు. ఈ ఘటనలో యాత్ర మార్గంలో నిర్మించిన షెల్టర్లు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయి.

## చిన్నపిల్లలు ఉంటే రెట్టింపు జరిమానా..



న్యూఢిల్లీ, జూలై : చిన్న పిల్లలతో కలిసి వెళ్తూ ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడే వాహనదారులకు రెట్టింపు జరిమానా విధించాలని రోడ్డు రవాణా శాఖ ప్రతిపాదించింది. వాహనదారుల భద్రతను, జవాబుదారీ తనాన్ని పెంపొందించేందుకు ఈ ప్రతిపాదన చేసింది. అంతేకాకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటింపు లేదా ఉల్లంఘన ఆధా రంగా డ్రైవర్లకు 'మెరిట్ అండ్ డీమెరిట్' (పాజి టివ్, నెగెటివ్) పాయింట్ సిస్టమ్ను కూడా ప్రతిపాదించింది. మోటార్ వాహనాల చట్టం సవరణల్లో భాగంగా ప్రతిపాదించిన ఈ మార్పులపై అన్ని మంత్రిత్వ శాఖలు తమ అభి ప్రాయాన్ని తెలియజేయాలని రోడ్డు రవాణా శాఖ కోరినట్టు తెలుస్తున్నది. వాహనాల్లో చిన్నపిల్లలను తీసుకెళ్లే అనేక మంది తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు, పాఠశాలల బస్సు డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను పాటించకపోవడాన్ని దృష్టిలో పెట్టుకుని జరిమానాను రెట్టింపు చేయాలని ప్రతిపాదించినట్టు అధికార వర్గాలు వెల్లడించాయి. అయితే ట్రాఫిక్ నేరాల జాబితాలోని ఏదైనా అంశాన్ని నిష్పాక్షికంగా అమలు చేయకపోతే అది కేవలం ఓ 'మెరుగైన' శాసన కసరత్తుగా, అవినీతికి మరొక మార్గంగా మిగిలిపోతుందని రోడ్డు భద్రతా నిపుణుల్లో ఓ వర్గం భావిస్తున్నది. మోటార్ వాహనాల చట్టం 100కుపైగా నేరా లను కవర్ చేస్తున్నప్పటికీ వేగంగా వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, రెడ్ సిగ్నల్ జంపింగ్, ఫోన్లను ఉపయోగించడం, సీట్ లేదా హెల్మెట్ ధరించకపోవడం లాంటి అరడజను నేరాల్లో మాత్రమే ట్రాఫిక్ పోలీసులు డ్రైవర్లను పట్టు కొని శిక్షించగలుగుతున్నారని వారు గుర్తు చేస్తున్నారు.

## ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలి నేటికి 150 రోజులు..

హైదరాబాద్ జూలై 20 : 'హస్తవాసి కోసం పోతే రిస్ట్ వాచీ పోయిందట!' ప్రస్తుతం కాంగ్రెస్ సర్కార్ పరిస్థితి అట్లనే ఉన్నది. మరో మూడేండ్లయినా ఎస్ఎల్బీసీ సొరంగం పనులు తిరిగి మొదలయ్యే సూచనలు కనిపిం చకపోగా.. ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ మాత్రం మొత్తం ప్రాజెక్టునే మూడేండ్లలో పూర్తి చేస్తామంటూ ఉత్త బీరాలు పలుకుతున్నారు. 2008లో మొదలుపెట్టిన శ్రీశైలం ఎడమగట్టు కాలువ పనులు 17 ఏండ్లయినా పూర్తిచేయని కాంగ్రెస్ పాలకుల నిర్వాకం తెలిసినవాళ్లు మాత్రం.. మూడేండ్లలో ప్రాజెక్టు పూర్తిచేస్తా మన్న మంత్రి మాటలు విని లోలోపల నవ్వు కుంటున్నారు.

%'ఎస్ఎల్బీసీ సొరంగం పను లను పునరుద్ధరిస్తాం. డెన్మార్క్ నుంచి అత్యాధునిక సాంకేతిక పరికరాలు తెచ్చి, ఆర్మీ హెలి కాప్టర్ సర్వే చేయిస్తాం. మూడేండ్లలో సొరంగం పనులను పూర్తిచేస్తాం' అని మంత్రి ఉత్తమ్ మీడియాకు వాకృచ్చారు. ఆయన చెప్తు న్నట్టు ఆర్మీ హెలికాప్టర్లు, అత్యాధునిక పరికరాలు, రాడార్ సర్వేల మాటల హంగామా పక్కనబెడితే.. అసలు సొరంగం తవ్వాలంటే ముందు టన్నెల్ బోరింగ్ మిషన్ (టీబీఎం) నడవాలి కదా! సమస్యంతా అక్కడే ఉన్నది. ఒకవైపున ఉన్న టీబీఎం మిషన్కు విడిభాగాలు లేవు. వాటిని తీసుకెళ్లి రెండవ వైపున ఉన్న టీబీఎం మిషన్కు పెట్టగా.. 150 రోజుల కిందట (ఫిబ్రవరి 22న) అది కాస్తా సొరంగం కూలి మట్టిలో కూరుకుపోయింది. ఇప్పుడు దాన్ని బయటకు తీయలేరు. అది చేయగలి గేంత శక్తి ఉంటే.. ఆరుగురు కార్మికులు శవాలు ఎప్పుడో బయటపడేవి! పోనీ కొత్త టీబీఎం తీసుకువద్దామంటే.. దాని తయారీకే మూడేండ్లు పడుతుంది. అడకత్తెరలో పోకచెక్క పరిస్థితి! ఎస్ఎల్బీసీ సొరంగంలో ఇరుక్కు పోయి.. ఎటూ బయటకురాలేని టీబీఎం మిష న్ లా తయారైంది కాంగ్రెస్ సర్కారు పరిస్థితి! ముందుకు వెళ్లలేదు.. వెనక్కిరాలేదు!

**2 టీబీఎంలు.. రెండువైపులా పనులు**

ఎస్ఎల్బీసీ ప్రాజెక్టులో భాగంగా ఇన్లెట్ (శ్రీశైలం) వైపు నుంచి, అవుట్లెట్ (నాగర్ క ర్నూల్) వైపు నుంచి ఏకకాలంలో టీబీఎంల ద్వారా తవ్వకాలు ప్రారంభించిన సంగతి తెలి సిందే. సొరంగం-1 పొడవు 43.5 కిలోమీ టర్లు. 2008లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పనులు మొదలు పెట్టి, 2014 వరకు 22.890 కిలోమీటర్లు తవ్వింది. తర్వాత కేసీ ఆర్ ప్రభుత్వం పదేండ్లలో 11.482 కిలోమీ టర్లు తవ్వి, 7.5 టీఎంసీల సామర్థ్యంతో నక్క లగండి రిజర్వాయర్, పెండ్లిపాకల రిజర్వా యర్ల నిర్మాణాలను పూర్తి చేసింది. 2023 ఫిబ్రవరిలో తవ్వకం పనులు నిలిచిపో యాయి. 13.9 కిలోమీటరు వద్ద ఎనిమిది మీటర్ల షియర్ జోన్ రావడంతో అన్నిరకాల జాగ్రత్తలు తీసుకున్న తర్వాతే పనులు కొనసా గించాలని కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయించింది. అవుట్లెట్ నుంచి తవ్వుకుంటూ వస్తున్న టీబీఎం బేరింగ్ చెడిపోవడంతో ఆ పనులు 2023 జనవరిలో నిలిచిపోయాయి. వాస్తవానికి టీబీఎం ప్రధాన బేరింగ్ తెలంగాణ ఏర్ప డేనాటికే ఒకసారి చెడిపోయింది. 2018లో రెండోసారి విఫలమైంది. విదేశాల నుంచి మెయిన్ బేరింగ్ తీసుకొచ్చి 2021లో పను లను పునరుద్ధరించారు. అదే ఏడాది నవంబ ర్లో మరోసారి మెయిన్ బేరింగ్ మరమ్మతు లకు గురికాగా 6 నెలలు పనులు ఆగిపోయాయి. 2022 జూన్లో మళ్లీ కొనసాగాయి. 2023 జనవరిలో ఇంకోసారి బేరింగ్ చెడిపోవడంతో నిర్మాణ సంస్థ పనులు నిలిపివేసింది. ప్రధాన బేరింగ్తోపాటు రింగేర్, అడాప్టర్, ఇతర విడిభాగాలు మార్చాలని చెప్పింది. నిర్మాణ సంస్థే విడిభాగాల్ని తెచ్చుకోవాలి. కానీ కంపెనీ దివాలా తీయడంతో అమెరికాలోని రాబిన్సన్

# ఆర్థిక నేరగాళ్లా కాంగ్రెస్‌ను విమర్శించేది?

హనుమకొండ,బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్‌కు జైలు జీవితం తప్పదని కాంగ్రెస్ నేతలు హెచ్చరించారు. అవినీతిలో కూరుకు పోయి, ఆర్థిక అవతవకలకు పాల్పడిన వారు అదేపనిగా ప్రభుత్వంపైనా, సిఎం రేవంత్‌పైనా విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కెటిఆర్ తీరు మార్చుకోకపోతే తగిన బుద్ధిచెబుతామని కాంగ్రెస్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హెచ్చరించారు. వరంగల్‌కు ఇచ్చిన హామీలను మరిచిన దొంగ కేటీఆర్ అని విమర్శించారు. తమ ప్రభుత్వం చేసే అభివృద్ధి కేటీఆర్‌కి కనిపించడం లేదా... కళ్లు కనిపించకపోతే డాక్టర్ వద్దకు తీసుకుపోతానని నాయిని రాజేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు. శనివారం హనుమకొండలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ తదితరులు రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. పదేళ్లలో తెలంగాణకు ఏం చేశారని ప్రశ్నించారు. పదిమంది లంపెన్ గ్యాంగులతో కేటీఆర్.. కాంగ్రెస్ నేతలపై దాడులకు దిగుతున్నారని నాయిని రాజేందర్ రెడ్డి ఆరోపించారు . తాము తలచుకుంటే రోడ్లపై కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు తిరగలేరని హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శిస్తే చూస్తు ఊరుకోమని వార్నింగ్ ఇచ్చారు. రేవంత్‌రెడ్డికి సీఎం పదవి రాకముందు దూకుడుగా ఉండేవాళ్లమని... ఇప్పుడు తమ చేతులని హై కమాండ్ కట్టేస్తోందని చెప్పుకొచ్చారు. బీజేపీతో బీఆర్ఎస్ పొత్తుపై మీ చెల్లె కవిత చెప్పింది నిజం కాదా అని ఎమ్మెల్యే నాయిని ప్రశ్నల వర్షం కురిపించారు. మాజీమంత్రి కేటీఆర్ డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని కాంగ్రెస్ వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు విమర్శించారు. శవాలపై పేలాలు ఏరుకునే రకం కేటీఆర్ అని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి జోలికి వస్తే ఊరుకోమని హెచ్చరించారు. కేటీఆర్ ఆర్థిక నేరస్తుడని.. ఆయన కుటుంబం అంతా నేరపూరితమైందని ఆరోపించారు. మాజీ మంత్రి ఆర్కే రోజా రొయ్యల పులుసుకు మీ నాన్న కేసీఆర్ అలవాటు- పడితే.. నువ్వు లెగ్గులు,పెగ్గులకు అలవాటు పడ్డావని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ప్రజల్లోకి రాకుండా ఫాంహోస్‌లో ఏం చేస్తున్నారని ఎమ్మెల్యే నాగరాజు ప్రశ్నించారు. ఇకముందు విమర్శించే ముందు మాటలు జాగ్రత్తగా రావాలని అన్నారు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై దుమారం

న్యూఢిల్లీ,అహ్మదాబాద్ విమాన ప్రమాదానికి పైలట్‌నే కారణమంటూ అంతర్జాతీయ మీడియా ఊదరగొట్టింది. పైలట్ ఆత్మహత్య చేసుకోవడం వల్లే ఎయిరిండియా బోయింగ్ విమానం కూలిపోయిందంటూ వార్తలు వండి వార్చాయి. అయితే ఈ కథనాలను మొట్టమొదటి నుంచి పైలట్ సంఘాలు ఖండిస్తూనే ఉన్నాయి. తుది రిపోర్ట్ రాక ముందే ఎలా తప్పుడు కథనాలు ప్రసారం చేస్తారంటూ యూనియన్లు మండిపడ్డాయి. తాజాగా ది వాల్ స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌లకు పైలట్ సంఘాలు లీగల్ నోటీసులు పంపించాయి. తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశాయి. పాశ్చాత్య మీడియాతో ప్రాథమిక నివేదికను తప్పుగా అర్థం చేసుకుందని పైలట్ సంఘాలు ధ్వజమెత్తాయి. ఇదిలా ఉంటే మీడియా కథనాలను అమెరికా దర్యాప్తు సంస్థ ఎన్‌టీఎస్‌బీ కూడా తీవ్రంగా ఖండించింది. ఊహాజనిత కథనాలు ప్రసారం చేస్తున్నారంటూ కొట్టిపారేసింది. ఈ నేపథ్యంలో పైలట్ సంఘాలు మండిపడుతున్నాయి. అంతర్జాతీయ మీడియా క్షమాపణ చెప్పాలని యూనియన్లు కోరారు. ఈ మేరకు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ ది వాల్ స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌లకు లీగల్ నోటీసు జారీ చేసింది. కాక్‌పిట్ వాయిస్ రికార్డింగ్‌లో.. పైలట్‌ల్లో ఒకరు మరొకరిని ఎందుకు కట్-ఆఫ్ చేశావని అడుగుతున్నట్లు వినబడింది. మరొక పైలట్ తాను అలా చేయలేదని ప్రతిస్పందించాడు అని ప్రాథమిక నివేదిక తెలిపింది. అయితే విమానంలో 11ఆ దగ్గర కూర్చున్న ప్రయాణీకుడు విశ్వాష్‌కుమార్ రమేష్ ప్రాణాలతో బయటపడ్డాడు. అతడు దర్యాప్తు అధికారులతో మాట్లాడుతూ.. విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే పెద్ద శబ్దం రావడంతో ఆగిపోయిందని చెప్పాడు. ఆకుపచ్చ, తెలుపు లైట్లు- మిణుకుమిణుకుమంటున్నాయని పేర్కొన్నాడు. క్రాష్ కాకుండా చూసేందుకు పైలట్లు- తీవ్ర ప్రయత్నాలు చేసినట్లు-గా రమేష్ తెలిపాడు. కానీ అంతలోనే కూలిపోయిందని చెప్పాడు. ఇక విమానం కూలిపోక ముందు కేవలం 625 అడుగుల ఎత్తులోనే ఉంది. అదే 3,600-4,900 అడుగుల ఎత్తులో ఉంటే మాత్రం విమానం ప్రమాదానికి గురి కాకుండా నియంత్రించొచ్చు. అందువల్లే పైలట్లకు సాధ్యం కాలేదు. జూన్ 12న అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఎయిరిండియా విమానం లండన్‌కు బయల్దేరింది. టేకాఫ్ అయిన కొన్ని సెకన్లకే విమానం సమీపంలోని హాస్టల్‌పై కూలిపోయింది. ఒక్కరు మినహా 241 మంది చనిపోయారు.హాస్టల్‌లో మెడికోలు కూడా చనిపోయారు. ఇలా మొత్తం 271 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల కుటుంబాలకు ఎయిరిండియా రూ.కోటి పరిహారం అందించింది.

# ఫండ్స్ షార్టేజ్ !

హైదరాబాద్,రాజకీయం అంటే డబ్బుతోనే ఉంటుంది అడుగు తీసి అడుగు పెట్టాలీ అంటే డబ్బులు ఉండాలి. అపుడే కథ నడుస్తుంది. రాజకీయం ఏ మాత్రం అయినా పండుతుంది. మీడియాలో కనిపించాలన్నా జనం నోళ్ళలో నానాలన్నా తమ వెంట ఉండే ఆ నలుగురునీ తిప్పుకోవాలన్నా అంతా డబ్బుతో ముడిపడే ఉంటుంది. మరి అన్న చాటు చెల్లెళ్ళుగా ఉంటూ రాజకీయం అనే వట వృక్షంలో ఏ కొమ్మకో రెమ్మకో అల్లుకుని చల్లగా సాగిపోయే ఇద్దరు చెల్లెమ్మలకు ఇపుడు ఎండలో పడినట్లుగా పరిస్థితి మారింది.ఇపుడు వారు తమను తాము రుజువు చేసుకోవాలని పట్టుదలతో ఉన్నారు. సరే ఇది బాగానే ఉంది, ఆ మాత్రం పట్టుదల ఉండాలి, ఎదగాలని కోరిక కూడా ఉండాలి. కానీ రాజకీయాల్లో కొనసాగాలన్నా ఏమి చేయాలన్నా కూడా డబ్బు అతి ముఖ్యం కదా. అందుకే నిధుల కొరత ఆ ఇద్దరు చెల్లెమ్మలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది అని అంటున్నారు.ఆ ఇద్దరూ ఘనమైన రాజకీయ వారసత్వం అందిపుచ్చుకున్న వారే. తండ్రులు దిగ్గజ నేతలు అన్నలు కూడా రాజకీయ వీరులే. కానీ ఆ ఇంట పూచిన చెల్లెమ్మలకు మాత్రం రాజకీయ వారసత్వం మీద మోజు ఉన్నా అది అంత సులువుగా దఖలు పడడం లేదు. అంది పుచ్చుకోవాలని చేస్తున్న ప్రయత్నాలు కూడా అంతగా కలసిరావడం లేదు. చిటారు కొమ్మన ఉన్న మిఠాయి పొట్లాం చేతికి అందేదెపుడు అన్నదే చెల్లెళ్ళ ఆలోచన.ఇక వైఎస్సార్ తనయగా జగన్న విడిచిన బాణంగా జనాలకు పరిచయం అయిన షర్మిల తీరు చూసినా కేసీఆర్ ముద్దుల కుమార్తెగా కేటీయార్ కి చెల్లెమ్మగా అయిన కవిత వైఖరి చూసినా రాజకీయం అనేది వారికి ఏ విధంగానూ సులభంగా కనిపించడంలేదు అని అంటున్నారు. రాజకీయం చేయాలంటే చాలా ఉండాలి మరి అంటున్నారు. ముఖ్యంగా ఫండ్స్ అవసరం అని చెబుతున్నారు.ముందుగా షర్మిల ముచ్చటనే తీసుకుంటే జగనన్న చేతిలో దెబ్బ తిన్న చెల్లెమ్మగా ఉన్న షర్మిలకు జగన్ తో కయ్యం వల్ల పెద్ద ఎత్తున వచ్చే ఆస్తిని పోగొట్టుకుంది అని అంటున్నారు. తన ఆస్తి తనకు కావాలని అన్నతోనే ఆమె యుద్ధం చేస్తున్న నేపథ్యం ఉంది.

# వీడని గండికోట రహస్యం... హంతకుల కోసం సెర్చింగ్..

కడప :కడప జిల్లా గండికోట లో ఇంటర్ విద్యార్థి వైష్ణవి హత్య కేసు పీట ముడి వీడలేదు. ప్రేమికుడే చంపేశాడని బంధువులు ఆక్రోసిస్తుంటే, హంతకుడు అతడు కాదని తొందరపడిన పోలీసులు ముందే నిర్ధారించారు. ప్రేమికుడి పాత్ర లేదని పోలీసు ఉన్నతాధికారి స్పష్టం చేశారు. ఇక మృతురాలు వైష్ణవి పెదనాన్న కొడుకు సురేంద్ర వైపే అన్ని వేళ్లు చూపిస్తూ అతడి అనుమానిస్తుంటే ఐతే, వైష్ణవి అన్న సురేంద్ర మాత్రం నా సొంత చెల్లెలు ప్రేమ పెళ్లి చేసుకుని వెళ్లిపోయింది. నేను ఏమి అనలేదు. మా బాబాయ్ కూతురు చనిపోయిన బాధలో మేముంటే ఈ నిందలతో వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ విచారణకైనా సిద్ధం. పోలీసుల దర్యాప్తునకు సహకరిస్తా .. సీసీ ఫుటేజీ చూడండి. కాల్ డేటా చెక్ చేయండని అన్న సురేంద్ర చెబుతున్నాడు. ఇంతకీ ఇంటర్ వైష్ణవిని హతమార్చిన అదృశ్య శక్తి ఎవరు? మూడో హస్తం ఉంటే.. ఈ థర్డ్ పార్టీని రంగంలోకి దించిందెవరు? ఇటు ప్రేమికుడు, అటు వైష్టవి బంధువుల కథనాల్లో నిజం ఎంత? అసలు ఈ నెల 14న గండికోటలో ఏమి జరిగింది? ఇత్యాధి ప్రశ్నలతో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

చిన్నానాటి ప్రేమతోనే..

కడప జిల్లా ఎర్రగుంట మండలం హనుమ గుత్తి గ్రామానికి చెందిన వైష్ణవి, లోకేష్ మధ్య ఐదేళ్లుగా ప్రేమ వ్యవహారం నడుస్తోంది. లోకేష్ పదవ తరగతి తప్పాడు. వైష్ణవి పాస్ కావటం.. ఊళ్లో లోకేష్ ఒక జులాయి అనే ముద్ర కారణంగా%% అతడిని కలవొద్దని కుటుంబం మందలించినా, అదిరించినా, బెదిరించినా వైష్ణవి ఎక్కడ తగ్గలేదు. ఏమీ చేయలేని స్థితిలో.. కనీసం వీరిద్దరినీ దూరం చేయాలని తమ కుటుంబాన్ని ప్రొద్దుటూరుకు మార్చారు. వైష్ణవిని గీతం జూనియర్ కాలేజీలో చేర్చారు. ప్రస్తుతం ఆమె సెకండ్ ఇంటర్ చదువుతోంది.

ఆరోజు కాలేజీకి వెళ్లిన వైష్ణవి

జులై 14న (సోమవారం) ఉదయం 8 గంటలకు వైష్ణవి కాలేజీకి వెళ్లింది. వైష్ణవి కాలేజీకి రాలేదని ఉదయం తొమ్మిది గంటలకు యాజమాన్యం ఫోన్ చేసి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. ఉదయం 8 గంటలకే తమ కుమార్తె కాలేజీకి వచ్చిందని కుటుంబ సభ్యులు కాలేజీ వద్దకు వచ్చి విచారించారు. ప్రొద్దుటూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు, కుటుంబ సభ్యులు గండికోటకు వెళ్లి వెతికారు. సాయంత్రం వరకు ఎలాంటి ఆనవాళ్లు దొరకలేదు . సాయంత్రం గండికోట పై భాగంలో వైష్ణవి కాలేజీ బ్యాగు , చున్నీ కనిపించాయి. గండికోట పరిసర ప్రాంతాల్లో వెతికిన విద్యార్థిని జాడ లభించలేదు. లోకేష్ తీసుకు వెళ్లాడని వైష్టవి కుటుంబ సభ్యులు అనుమానించారు. ఈ స్థితిలో పోలీసులు లోకేష్ ను అదుపులోకి తీసుకుని విచారించారు. మంగళవారం మళ్లీ ఆమె కోసం పోలీసులు గండికోటలో వెతికారు. ధాన్యాగారం పక్కన ముళ్ల పొదల్లో వివస్త్ర స్థితిలో యువతి మృతదేహం కనిపించింది. ఆమె వైష్ణవి అని బంధువులు గుర్తించారు. ఈ సమాచారంతో జమ్మలమడుగు, ప్రొద్దుటూరు పోలీసులు అక్కడికి చేరుకున్నారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ చేరుకున్నాయి. కడప జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ హుటాహుటిన గండికోటకు చేరుకున్నారు. మృతదేహాన్ని పరిశీలించి దర్యాప్తు ముమ్మరం చేశారు.

సీసీ ఫుటేజీలో తొలి ఆధారం

ఆధారాల సేకరణలో పోలీసు బృందాలు బిజీబిజీ కాగ. ప్రాథమిక సమాచారం మేరకు, ఉదయం 8.00 గంటలక కాలేజీ వెళ్తున్నట్టు చెప్పిన వైష్ణవి ఇంటి నుంచి బయటకు వెళ్లింది. ప్రొద్దుటూరులోనే ఉదయం 8:30 గంటల సమయంలో ఎర్రగుంట్ల మండలం హనుమనగుత్తి గ్రామానికి చెందిన లోకేష్ బైక్ పై వైష్ణవి ఎక్కింది. . సోమవారం ఉదయంఉదయం 8. 38 గంటలులోకేష్ తో కలిసి వైష్ణవి బైక్ లో వెళుతున్న దృశ్యం గండికోటకు రెండు కిలోమీటర్లకు ముందే ఉన్న చెక్ పోస్ట్ లోని సీసీ టీవీలో రికార్డు అయింది. ఉదయం 10. 37 గంటలకు లోకేష్ ఒక్కడే బైక్లో తిరిగి రావడం సీసీటీవీ లో నమోదైంది. ఈ దృశ్యాలు సీసీ ఫుటేజీలో రికార్డు అయ్యాయి. మృతదేహం లభించిన క్రైమ్ సీన్ పరిశీలించిన పోలీసులు వైష్ణవి మరణం అనుమానస్పద మృతి కాదని, మర్డరేనని ఓ నిర్ధారణకు వచ్చారు. ఈ హత్యలో పాల్గొంది ఒక్కరేనా.. మరి కొందరు ఉన్నారా? వైష్ణవిపై సామూహిక లైంగిక దాడి జరిగిందా? అనే కోణంలో విచారణ



జరిపారు. పోస్టుమార్టం ప్రాథమిక నివేదికతో పోలీసులు అవాక్కయ్యారు. అనుమానితుడు లోకేష్ మాత్రం తాను వైష్ణవిని ప్రాణంతో సమానంగా ప్రేమించానని, తాను హత్య చేయలేదని, తాము గండికోటలో మాట్లాడుతుండగా వైష్ణవి బంధువులు ఫోన్ చేశారని, అక్కడే ఉండు వస్తున్నాం, చంపేస్తాం, అని బెదిరించగా.. తాను బైక్ పై పారిపోయానని పోలీసులకు చెప్పాడని ఓ కథనం వినిపిస్తే.. కాదు లోకేష్ బంధువులకు వైష్ణవి అన్న ఫోన్ చేయగా.. లోకేష్ కుటుంబ సభ్యులే అతడిని అలెర్ట్ చేశారని, మా వాళ్లు వస్తే నిన్ను చంపేస్తారు, వెళ్లిపో అని వైష్ణవి పంపించిందని మరో కథనం వినిపిస్తోంది. అంటే.. ఈ జంటను పట్టు కోవటానికి వైష్ణవి కుటుంబ సభ్యులు గండికోటకు చేరుకున్నారని తెలుస్తోంది.

ఇక ట్విస్టులు మీద ట్విస్టులు

ఇక వైష్ణవి పోస్టుమార్టం రిపోర్టు పోలీసులను నివ్వెర పర్చింది. ఆమెపై అత్యాచారం జరగలేదని ప్రాథమిక సమాచారం అందింది. కర్నూలు డీఐజీ ఇదే విషయాన్ని వెల్లడించారు. ఆమె మధ్యాహ్నం 12.00 గంటల వరకూ బతికే ఉందని వైద్యులు నిర్ధారించారు. సాయంత్రం 7.00 గంటల లోపు మృతి చెందినట్టు వైద్యులు అనుమానించారు. ఇక ఆమె చాతిపై బలమైన దెబ్బ తగిలిందని, ముక్కు పగిలిపోయిందని, అరికాలిపై గాయం ఉందని, కుడి చెవి పోగు లేదని.. అంటే ఆమెపై తీవ్రమైన దాడి జరిగిందని ప్రాథమికంగా వైద్యులు సమాచారం ఇచ్చినట్టు ప్రచారం జరుగుతోంది. ఇక్కడే అసలు ట్విస్టు వెలుగు చూసింది. లోకేష్, వైష్ణవి రెండు గంటల పాటు ఓ హెూటల్ లో ఉన్నారు. ఫోన్ వచ్చిన తరువాత లోకేష్ 10.30 గంటలకే లాడ్జీ నుంచి బయటకు వెళ్లాడు. అంటే.. వీరిద్దరూ మాట్లాడుకున్నారే గానీ శారీరకంగా కలవలేదు. అదే జరిగి ఉంటే అమెపై అత్యాచారం జరిగినట్టు వైద్యులు నివేదించటం ఖాయం. పైగా ఆమె మృతదేహం లభించిన తీరులో.. వివస్త్ర స్థితిలో ఆమె మృతదేహం లభించింది. కాబట్టి లైంగిక దాడి జరిగనట్టు అనుమానం తప్పనిసరి. ఇక లోకేష్ అత్యాచారం చేసి చంపేసినట్టు సీన్ క్రియేట్ చేశారు. అత్యాచారం జరిగినట్టు తేలితే.. సెమెన్ పరీక్షలతో లోకేష్ ప్రధాన నిందితుడయ్యేవాడు. కానీ ఇక్కడ హంతకుల ప్లాన్ తిరగబడింది.

ఇంతకీ హంతకులెవరు?

లవర్ లోకేష్ కాదు, వైష్ణవి బంధువులు కాదు. మరి ఆమెను హతమార్చిన కిరాతకులెవ్వరు? ఆమె దుస్తువులను తీశారు. అత్యాచారం చేయలేదు. ఒకవేళ వాళ్ల దాడిలో చనిపోతే.. వదిలేసి వెళ్లిపోయారా? ఇక ఆ శవాన్ని పొదల్లోకి తీసుకువెళ్లిన హంతకులు కనీసం వేలి ముద్రలు దొరక్కుండా ఎలా తప్పించుకున్నారు. ఆ పొదల్లోకి శవాన్ని తీసుకువెళ్తుంటే.. పొదల బయట కనీసం పాద ముద్రలు కూడా దొరక్కుండా ఏం ప్లాన్ చేశారు? అంటే.. ఈ మర్డర్ చేసింది కిరాయి హంతకులేనా? ఏమో కావొచ్చు. ప్రొఫెషనల్ కిల్లర్స్ మాత్రమే నేరాల ఆధారాలను తప్పించగలరు. ఇదే నిజమైతే.. సుఫారీ ఎవ్వరు ఇచ్చారు. నిజంగా గండికోటలో సీనియర్ కిల్లర్స్ ఉన్నారా? లేక సన్నిహితులే సాక్ష్యాలు లేని పక్కా ప్లాన్ రచించారా? ఇక బంధువులు, లోకేష్ ఫోన్ కాల్ డేటా మాత్రమే ఈ కేసు చిక్కుముడిని విప్పుతుందా? ఇవీ ప్రస్తుతం వైష్ణవి మర్డర్ కేసులో సమాధానాలు దొరని ప్రశ్నలు.

# అజ్ఞానరహితంగా మాట్లాడితే సహించం

రాజమండ్రి, వైకాపా అధినేత జగన్ మాట్లాడే విధానాన్ని మార్చుకోవాలని.. లేకపోతే తాము తగిన సమాధానం చెబుతామని బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు హెచ్చరించారు. ఏపీలో తాము మళ్లీ అధికారంలోకి వస్తాం.. అధికారుల అంతం చూస్తామంటూ జగన్ అజ్ఞానరహితంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులను జగన్ ఏమీ చేయలేరని వార్నింగ్ ఇచ్చారు. జగన్ ప్రభుత్వంలో ఉన్న అధికారులు జైలుకి వెళ్తున్నారని చెప్పుకొచ్చారు. ఇవా(శనివారం) రాజమండ్రిలోని బీజేపీ కార్యాలయంలో సోము వీర్రాజు మీడియాతో మాట్లాడారు. జగన్ ప్రభుత్వంలో పనిచేసిన అధికారులకు ఆరోగ్యాలు పాడైపోయాయని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రూ.420కి నెయ్యి కొని తిరుపతిలో లడ్డూ తయారు చేశారని సోము వీర్రాజు ఆరోపించారు. అధికారంలోకి జగన్ మళ్లీ వస్తే నెయ్యి రూ.320కి కొంటారా అని ప్రశ్నించారు. జగన్ పరిపాలనలోని వైఫల్యాలనే తాను ప్రశ్నిస్తున్నానని అన్నారు. వైసీపీ మాజీ ఎమ్మెల్యేలు ఎందుకు జైలుకి వెళ్తున్నారో ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవు పలికారు. వైసీపీ పరిపాలన లోని లోపాలు ఆ పార్టీ నేతలకి అర్థం కావటం లేదా అని ప్రశ్నించారు. మంత్రి నారా లోకేష్ చేసిన యువగళం పాదయాత్రలో వైసీపీ నేతలు ఏం చేయించారో.. ఒకసారి రికార్డులు వెనక్కి తీయిస్తే వారు చేసిన అరాచకాలు బయటపడుతాయని చెప్పుకొచ్చారు. జగన్ ప్రతిపక్ష నేతగా కూటమి ప్రభుత్వాన్ని బెదిరిస్తే ప్రజలు మిమ్మల్ని నమ్మరని.. మళ్లీ మీరు అధికారంలోకి రావడం కళే అని విమర్శించారు సోము వీర్రాజు.2029లో కూడా మళ్లీ కూటమి అధికారంలోకి వస్తుందని సోము వీర్రాజు జోస్యం చెప్పారు. వైసీపీ పాలనలో రోడ్డుపై ఒక్క గోయ్యి కూడా ఎందుకు పూడ్చలేదని ప్రశ్నించారు. జగన్ పాలనలో రమ్మీలు ఆడించారని ఆరోపించారు. గతంలో తనను గుడివాడ కూడా వెళ్లనివ్వకుండా అడ్డుకున్నారని గుర్తుచేశారు. తనకు రామతీర్థం నుంచి కపిలం తీర్థం వెళ్లటానికి కూడా జగన్ ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదని చెప్పుకొచ్చారు. అప్పులు చేయటం జగన్‌కే బాగా తెలుసునని ఎద్దేవా చేశారు. జగన్ హయాంలో అప్పటి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి రోజూ ఢిల్లిలో ఎందుకు ఉండేవారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఏపీపై ఉన్న గౌరవమే తెలంగాణపైనా ఉందని స్పష్టం చేశారు. ఏపీలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు బనకచర్లకు అనుకూలంగా మాట్లాడాలని బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు కోరారు.

# మోడీ ఛరిష్మాతోనే బిజెపికి మహర్దశ

న్యూఢిల్లీ, ప్రధాని నరేంద్ర మోడీ చరిష్మాతోనే బిజెపికి ప్రజలు ఓట్లు- వేస్తున్నారని బిజెపి ఎంపి నిశికాంత్ దూబె పేర్కొన్నారు. మోడీ ప్రధాని అయిన తరువాత బిజెపి ముఖ చిత్రం మారిపోయిందని ప్రశంసించారు. వరుసగా మూడు సార్లు లోక్ సభ ఎన్నికలలో, అనేక రాష్ట్రాల్లో మోడీ నేతృత్వంలో బిజెపి పాలన కొనసాగిస్తోందని కొనియాడారు. బిజెపిలో మోడీ లేకుంటే లోక్ సభ ఎన్నికలలో 150 సీట్లు గెలుచుకోవడం కష్టం అని దూబె తన అభిప్రాయం వ్యక్తం చేశారు. బిజెపి లేని రాష్ట్రాలలో కూడా ఈ రోజు పాలన కొనసాగడానికి కారణం మోడీనేనని మెచ్చుకున్నారు. 75 ఏళ్ల తరువాత బిజెపి నేతలు పదవీ విరమణ చేస్తారనే ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ వ్యాఖ్యలపై నిశికాంత్ స్పందించారు. మోడీ శరీరం సహకరించినంతవరకు, అంటే 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతే.. మోడీ లక్ష్యమని గుర్తు చేశారు. ఆ లక్ష్యం చేరేవరకు మోడీ అవసరం భారత్ కు ఉందన్నారు. మోడీ ప్రధాని అయిన తరువాత పేదల్లో ఎక్కువ మందికి బిజెపిపై నమ్మకం ఏర్పడిందని, తమ పార్టీ నచ్చినవాళ్లు కూడా ఉన్నారని, అందరికీ నచ్చాలని ఏమీ లేదన్నారు. మోడీ లేకపోతే బిజెపి బలంగా ఉండేది కాదని తాను కార్యకర్తగా నమ్ముతున్నానని దూబె కుండబద్దలు కొట్టారు.

# టీడీపీ నుంచి ఎవరు?

అమరావతి,వర్షాకాల సమావేశాల తర్వాత కేంద్ర మంత్రి వర్గ విస్తరణ ఉంటుందని అంటున్నారు. నాగబాబుకు కేంద్రమంత్రి పదవి ఇవ్వాలనుకుంటే..ఆయన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఆరు నెలల్లోపు రాజ్యసభకు పంపాల్సి ఉంటుంది.మెగా బ్రదర్..జనసేన ఎమ్మెల్సీ నాగబాబు అమాత్య యోగంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. సీఎం చంద్రబాబు ప్రకటించినట్లు..అంతా అనుకున్నట్లు జరిగితే ఇప్పటికే నాగబాబు రాష్ట్ర మంత్రి వర్గంలో ఉండాల్సింది. అయితే ఉన్న ఒకే ఒక బెర్త్ కోసం మార్పులు చేయడం ఎందుకని..క్యాబినెట్ మార్పులు, చేర్పులు ఉంటాయని..అప్పుడు నాగబాబును తీసుకుంటారని ఎప్పటికప్పుడు కొత్త కొత్త న్యూస్ బయటికొస్తోంది. దాంతో నాగబాబుకు అమాత్య యోగం దక్కడం ఆలస్యమవుతోంది.లేటెస్ట్ న్యూస్ ప్రకారం నాగబాబును కేంద్రమంత్రివర్గంలోకి తీసుకుంటారన్న టాక్ వినిపిస్తోంది. త్వరలో సెంట్రల్ క్యాబినెట్ ఎక్స్‌ప్యాన్షన్ చేస్తారని అంటున్నారు. విస్తరణలో ఏపీకి ఇంకో రెండు బెర్తులు దక్కే అవకాశం ఉందట. అందులో ఒకటి జనసేనకు ఫిక్స్ చేయగా..నాగబాబు ఆ కోటాలో కేంద్ర మంత్రివర్గంలోకి వెళ్తారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మరో బెర్త్ టీడీపీకి ఇస్తారని చెబుతున్నారు. రాయలసీమకు చెందిన టీడీపీ ఎంపీలైనా ఓ ఎస్సీ, మరో బీసీ నేతల్లో ఇద్దరిలో ఒకరికి ఛాన్స్ పక్కా అని తెలుగు తమ్ముళ్లు గుసగుసలు పెట్టుకుంటున్నారు. సీఎం చంద్రబాబు ఢిల్లీ టూర్‌లో ఈ అంశంపై క్లారిటీ వచ్చినట్లు పొలిటికల్ గాసిప్స్ చక్కర్లు కొడుతున్నాయ్.సోదరుడు నాగబాబుని రాష్ట్రంలో కంటే కేంద్రమంత్రిగా చేస్తే పదవుల విషయంలో సమీకరణలు చక్కగా సరిపోతాయని పవన్ భావిస్తున్నారట. ఒకే కుటుంబం నుంచి ఇద్దరు రాష్ట్రమంత్రి వర్గంలో ఉన్నారన్న విమర్శలకు తావు ఇవ్వకుండా పవన్ ఈ ప్లాన్ చేస్తున్నట్లు ప్రచారం నడుస్తోంది. పార్లమెంట్‌లో జనసేనకు ఇద్దరు సభ్యుల బలం ఉంది. మచిలీపట్నం నుంచి బాలశౌరి, కాకినాడ నుంచి ఉదయ్ శ్రీనివాస్ ఎంపీగా ఉన్నారు. అయితే ఇప్పుడు నాగబాబు కేంద్రమంత్రి కావాలంటే ఎమ్మెల్సీకి రాజీనామా చేసి రాజ్యసభకు వెళ్లడం తప్ప మరో మార్గం లేదు. అలా అయితే 2026 వరకు ఏపీలో రాజ్యసభ సీట్లు ఖాళీ అయ్యే అవకాశం లేదు.ఈలోపే నాగబాబును రాజ్యసభకు పంపాలంటే బీజేపీ పాలిత రాష్ట్రాల నుంచి అవకాశం కల్పించొచ్చు. రాబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బీజేపీ అలా ఏమైనా నిర్ణయం తీసుకుంటుందా అనేది వేచి చూడాలి. అయితే గతంలోనే జనసేనకు కేంద్ర సహాయ మంత్రి పదవిని ఆఫర్ చేశారట ప్రధాని మోదీ. అప్పుడు సుముఖత వ్యక్తం చేయని పవన్ ఇప్పుడు తన సోదరుడు నాగబాబును కేంద్ర మంత్రిని చేయాలని డిసైడ్ అయ్యారని అంటున్నారు. అయితే ఇప్పటికే స్టేట్ క్యాబినెట్‌లో ఖాళీగా ఉన్న ఒక బెర్త్ కోసం బీజేపీ పట్టుబడుతోందట. నాగబాబుకు ఇవ్వాలనుకున్న ఆ అమాత్య పదవిని బీజేపీకి ఇస్తారని ప్రచారం జరుగుతోంది. ఇక టీడీపీ నుంచి ఇప్పటికే ఇద్దరు ఎంపీలో కేంద్ర మంత్రివర్గంలో ఉన్నారు.

# అంతుపట్టని రాజగోపాల్ స్ట్రాటజీ.. ఏడాదిన్నర అయినా దక్కని మంత్రి పదవి




హైదరాబాద్,తెలంగాణ కాంగ్రెస్‌లో కీలక నేతగా ఉన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పార్టీ కార్యక్రమాలకు అంటి ముట్టినట్లుగా ఉంటున్నారా..? మంత్రి పదవిపై అధిష్టానం మాట తప్పిందని ఆగ్రహంగా ఉన్నారా..? పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గే పాల్గొన్న మీటింగ్ కు రాజగోపాల్ రెడ్డి దుమ్మా కొట్టడానికి కారణం అదేనా? సీఎం, మంత్రులు పాల్గొంటున్న ప్రభుత్వ కార్యక్రమాలకు సైతం రాజగోపాల్‌రెడ్డి దూరంగా ఉండటానికి అధిష్టానంపై ఆగ్రహమే కారణమా? అసలు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి లెక్కలేంటి?

ఏడాదిన్నర అయినా రాజగోపాల్ రెడ్డికి దక్కని మంత్రి పదవి

తెలంగాణ కాంగ్రెస్‌లో ఉమ్మడి నల్లగొండ జిల్లా నేతలు ఎంత కీలకమో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఉమ్మడి జిల్లాలో హేమాహేమీలైన జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి బ్రదర్స్, గుత్తా సుఖేందర్ రెడ్డి, ఆర్ దామోదర్ రెడ్డిలు రాష్ట్ర కాంగ్రెస్ కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కాంగ్రెస్ కు కంచుకోటగా ఉన్న ఉమ్మడి జిల్లా నుండి రేవంత్ సర్కార్ లో కీలక మంత్రులుగా ఉత్తమ్, కోమటిరెడ్డిలు ఉన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 2023లో తిరిగి పార్టీలో చేరే సమయంలో హైకమాండ్ మంత్రి పదవి ఆఫర్ ఇచ్చిందట. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంగా మంత్రి పదవి కోసం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. రెండో విడత విస్తరణలో క్యాబినెట్ బెర్త్ దక్కకపోవడంతో ఆయన తీవ్ర నిరాశకు గురయ్యారు.

అధిష్టానం, పార్టీ పెద్దలపై గుర్రుగా ఉన్న రాజగోపాల్

మంత్రి పదవిపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పెట్టుకున్న ఆశలు ఆడియాశలయ్యాయి. దీంతో తనకు ఇచ్చిన మాట తప్పుతున్నారంటూ పార్టీ అధిష్టానంతో పాటు ప్రభుత్వ పెద్దల తీరుపై ఆయన గుర్రుగా ఉన్నారట. దీంతో పార్టీ కార్యక్రమాలతో పాటు సీఎం, మంత్రులు పాల్గొంటున్న ప్రభుత్వ కార్యక్రమాలకు సైతం రాజ గోపాల్‌రెడ్డి దూరంగా ఉంటున్నారట. తాజాగా సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో కొత్త రేషన్ కార్డుల పంపిణీని సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సభకు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలందరూ హాజరు కాగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాత్రం దుమ్మా కొట్టారు.

ఖర్గే వచ్చినప్పుడు కన్నెత్తి చూడని రాజగోపాల్ రెడ్డి

ఈ నెల 2వ నల్లగొండలో ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశం జరిగింది. దానికి తొలిసారిగా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వచ్చినా రాజగోపాల్ హాజరు కాలేదు. గత నెలలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లి కార్జున ఖర్గే హైదరాబాద్‌కు వచ్చినా రాజగోపాల్ రెడ్డి అటు వైపు కూడా కన్నెత్తి చూడకపోవడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా ఉమ్మడి జిల్లాలో సీఎం పర్యటించినప్పుడు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలంతా హాజరవు తుంటారు. కానీ సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్న హుజూర్ నగర్, ఆలేరు, తిరుమలగిరి బహిరంగ సభలకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాత్రం దూరంగా ఉన్నారు. అలాగే ఉమ్మడి జిల్లాలో జరిగే కీలక ప్రభుత్వ కార్యక్రమాలను కూడా ఆయన పట్టించు కోవడం లేదట.

మునుగోడుకి ఒక్క మంత్రిని కూడా ఆహ్వానించని ఎమ్మెల్యే

స్వతంత్రంగా ముక్కుసూటిగా వ్యవహరించే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నేనే రాజు నేనే మంత్రి అన్నట్లుగా వ్యవహరిస్తున్నారట. 18 నెలల ప్రభుత్వ కాలంలో ఇప్పటివరకు తన మునుగోడు నియోజకవర్గానికి ఒక్క మంత్రిని కూడా ఆయన ఆహ్వానించలేదట. జిల్లాకు చెందిన మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలకు ఎంట్రీ పాస్ ఇవ్వలేదట. జిల్లా మంత్రులే కాదు మిగిలిన మంత్రులు ఎవరు కూడా మునుగోడు వైపు కన్నెత్తి చూసే సాహసం కూడా చేయలేదట. పార్టీ కార్యక్రమాలకు అంటీ ముట్టనట్లుగా ఉంటున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన నియోజక వర్గానికే పరిమిత అవుతున్నారట. సమస్యలపై దృష్టి సారిస్తూ సంబంధిత విభాగాల అధికారులతో మాత్రం రెగ్యులర్‌గా సమీక్షలు నిర్వహిస్తున్నారట.

స్థానిక సంస్థల ఎన్నికల వరకు వేచి చూస్తారా?

ఆ క్రమంలో అసలు రాజగోపాల్‌రెడ్డి వ్యూహమేంటి..? ఆయన లెక్కలేంటి అన్న దానిపై రాష్ట్ర పార్టీలో పెద్ద చర్చే జరుగుతోందట. అయితే స్థానిక సంస్థల ఎన్నికల వరకు నియోజక వర్గాన్ని అంటిపెట్టుకుని ఉండి తన పనేదో తాను చేసుకుంటూ వెళ్లాలని రాజగోపాల్‌రెడ్డి భావిస్తున్నారట. స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసే వరకు సైలెంట్‌గా పార్టీ అధిష్టానానికి కూడా తగినంత సమయం ఇచ్చినట్లు అవుతుందని ఆయన భావిస్తున్నారట. అప్పటికీ మంత్రి పదవిపై పార్టీ ఎటూ తేల్చకపోతే తనకు మంత్రి పదవి దక్కకుండా అడ్డుపడుతున్న ప్రభుత్వ లేదా పార్టీ పెద్దలపై పోరాటం చేయడమా? లేదా ప్రత్యామ్నాయం చూసుకోవడమా? అన్నది తేల్చుకోవాలనే నిర్ణయానికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వచ్చారంట.

# మిథున్ రెడ్డి అరెస్టు దాని వెనక కథ కేంద్రం, కమామిషు!



హైదరాబాద్,నిజానికి మిథున్ రెడ్డి అరెస్టు కారనే అనుకున్నారంతా. కారణం ఇంతకన్నా మించిన కేసైన వివేకా కేసులోనే అవినాష్ ఇంత వరకూ అరెస్టు కాలేదు.. జగన్ అరెస్టు ఎప్పటి నుంచో పెండింగ్ లో ఉంది. ఆ మాటకొస్తే.. మద్యం వ్యవహారంలో జగన్ అరెస్టే ముందు అవుతుందనుకున్నారు. కానీ కాలేదు.దానికి తోడు ఛత్తీస్ గడ్ మద్యం కేసు కేవలం 2వేల కోట్లు. దాన్ని టేకప్ చేసి ఈడీ, సీబీఐ.. 3వేల కోట్లకు పైగా ఉన్న ఏపీ లిక్కర్ కేసును టేకప్ చేయలేదు. ఢిల్లీ కేసు కూడా ఏమంత ఎక్కువ లేదు ఐదారు వందల కోట్లకు మించదు. కానీ కేంద్ర నాయకత్వం ఈ విషయంలో చూపిన అత్యుత్సాహం అందరికీ తెలిసిందే. దీంతో చేసేది లేక ఏపీ స్పెషల్ ఇన్వెస్టిగేటివ్ టీమ్- సిట్ ర్యాప్తు చేపట్టింది. కట్ చేస్తే ఇప్పుడు ఏ 4 మిథున్ రెడ్డిని కూడా అరెస్టు చేసింది.ఇందులో ప్రధానంగా వినిపిస్తోన్న ప్రశ్న ఏంటంటే ఇప్పటి వరకూ ఏపీ మద్యం కేసును ఈడీ, సీబీఐ ఎందుకు అటెంప్ట్ చేయలేదు?. అంటే వైసీపీ బీజేపీకి ఉన్న చీకటి సంబంధమే కారణమని తెలుస్తోంది. దీంతో కూటమి ప్రభుత్వమే చొరవ తీసుకుని.. ఈ కేసును డీల్ చేసినట్టుగా కనిపిస్తోంది.బేసిగ్గా చంద్రబాబు విషయంలో రెండు కేసులు పడితే వాటిలో ఐటీ కేసు ఒకటి కాగా, స్కిల్ డెవలప్మెంట్ కేసు మరొకటి. ఈ రెండూ కూడా కేంద్ర స్థాయిలోనివే. ఇక్కడివి కావు. చంద్రబాబు 53 రోజుల పాటు జైల్లో ఉన్నారంటే ఎక్కడో మహారాష్ట్ర పూనేలో ఉన్న జీఎస్టీ అధికారులు దీన్ని కదిల్చి.. అక్కడి నుంచి ఏపీకి ఈ కేసును మళ్లించి.. ఆపై బాబును అరెస్టు చేయించారు. అంటే కేంద్రమే దీని వెనక ఉందని మాట్లాడుకున్నారు అప్పట్లో. ఒక రకంగా చెబితే జగన్ కి ఈ అరెస్టు మరక అంటకుండా జాగ్రత్త వహించారన్నమాట.ఈ మాత్రం కోపరేషన్ ప్రస్తుతం కూటమి ప్రభుత్వానికి లేదన్నది.. కొందరు విశ్లేషకుల వాదన. మళ్లీ ఇదే కూటమిలో ఇక్కడ ఏపీలో బీజేపీ కూడా ఉంది. ఆ మాటకొస్తే బీజేపీకి టీడీపీతో జతకట్టాలని లేదని కూడా మాట్లాడుకున్నారు ఎన్నికల ముందరి కాలం రోజుల్లో. ఆ తర్వాత జరిగిన పరిణామ క్రమాలన్నీ మనకు తెలిసిందే. ఇప్పుడీ మద్యం కేసు ద్వారా ఏం తెలుస్తోందంటే.. ఇది కేంద్ర స్థాయిలో జరగాల్సిన కేసు. ఇందులోని నిధులు దుబాయ్ వరకూ వెళ్లినట్టు చెబుతున్నారు. అంతే కాదు నాలుగైదు మార్గాల ద్వారా మద్యం మనీ హవాలా రూపంలో మిథున్ రెడ్డికి చేరాయనీ అంటున్నారు. అంటే మనీ ల్యాండరింగ్ జరిగినట్టు ఆధారాలున్నాయి. అయినా గానీ కేంద్ర దర్యాప్తు సంస్థలు కనీసం టేకప్ చేయడం లేదంటే దానర్ధమేంటి? జగన్ అరెస్టు గానీ ఆయన పార్టీ లీడర్ల అరెస్టు చేయడానికి గానీ కేంద్రం సమ్మతంగా లేక పోవడమే కదా? అన్నది కొందరు సంధిస్తోన్న ప్రశ్నాస్త్రం.మొన్న అమిత్ షా వచ్చినపుడు కూడా బాబు, పవన్ ముందు జగన్ రెడ్డి గురించి వాకబు చేయడం కనిపించింది. నిజానికి కేంద్రం తలుచుకుంటే జగన్ మోహన రెడ్డి అరెస్టుకు కేవలం మద్యం కుంభకోణమే అవసరం లేదు. ఆయనపై ఇప్పటికే ఉన్న 33 కేసులు చాలు. వీటిలో ఏదో ఒకటి అరెస్టు చేయడానికి సరిపోతుంది. గత కొన్నేళ్ల క్రితం.. ఈడీ, సీబీఐ స్వయంగా వెళ్లి కేంద్రంతో మొర పెట్టుకున్నాయి. ఇన్నాళ్ల పాటు ఆయన బెయిలు పై బయట ఉన్నాడని. అయితే ఇదే జగన్, చంద్రబాబు మద్యం కేసులో బెయిలు పై బయట తిరుగుతున్నట్టు చెప్పడం వింత విడ్డూరంగా ఉందంటారు కొందరు నిపుణులు.టోటల్ గా ఈ వ్యవహారమంతా చూస్తుంటే జగన్ కేంద్రం అండతోనే ఇప్పటి వరకూ బయట తిరగగలుతున్నారనీ. కేంద్ర నాయకత్వానికి వైసీపీకి సంబంధముందా లేదా చెప్పడానికి ఈ ఒక్క ఎవిడెన్సు చాలని అంటారు నిపుణులు. ఒక వేళ నిజంగా జగన్ని అరెస్టు చేయాలంటే వారికి చిటికెలో పని. గతంలో శశికళను ఇలాగే జైలుకు పంపిన పరిస్థితి ఉంది. అదే జగన్ పట్ల వారిలాంటి చర్య చేపట్టడం లేదంటే జగన్ పార్టీ బీజేపీకి బీ టీమ్ గా వ్యవహరిస్తుందా? అన్న అనుమానాలున్నాయని అంటారు కొందరు రాజకీయ విశ్లేషకులు.

# బీజేపీలో బహిర్గతమైన ఈటల, బండి వర్గపోరు!



న్యూఢిల్లీ,తెలంగాణ బీజేపీ అంతర్గత కుమ్ములాటలు, గ్రూపు రాజకీయాల విషయంలో కాంగ్రెస్ తో పోటీ పడుతోందా? అంటే పరిశీలకుల నుంచి ఔననే సమాధానమే వస్తోంది. మరీ ముఖ్యంగా పార్టీ రాష్ట్ర శాఖ నూతన అధ్యక్షుడి నియామకం తరువాత నుంచి తెలంగాణ బీజేపీ పరిస్థితి మరీ దారుణంగా మారింది. ఆ పార్టీకి హ్యాట్రిక్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా చేశారు. ఈటల రాజేందర్ తన అసంతృప్తిని బాహాటంగానే వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితులు, పరిణామాలూ చూస్తుంటే.. పార్టీ అధిష్ఠానమే రాష్ట్రంలో పార్టీని పతనం దిశగా నడిపిస్తోందా అన్న అనుమానాలు వ్యక్తమౌతున్నాయన్న చర్చ పార్టీ శ్రేణుల్లోనే నడుస్తోంది.తాజాగా ఈటల రాజేందర్ ఓపెన్ అప్ అయిపోయారు. సొంత పార్టీ వాళ్లే తనను వెన్నుపోటు పొడిచారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క రాజేందర్ అన్న మాటేమిటి.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా రామచంద్రరావు నియామకాన్ని పార్టీ హైకమాండ్ ప్రకటించిన క్షణం నుంచీ బీజేపీలో అసంతృప్తి జ్వాల భగ్గుమంది. ఆ పదవిని ఆశించిన బీజేపీ నేతలు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. అవకాశం దొరికిన ప్రతి సందర్భంలోనూ పార్టీ రాష్ట్ర నాయకత్వంపై విమర్శలు మీ గుప్పిస్తున్నారు. రాజాసింగ్ పార్టీ తాజా మాజీ అధ్యక్షుడు కిషన్ రెడ్డిపైనా, ఎంపీ ఈటల రాజేందర్ కేంద్ర మంత్రి బండి సంజయ్ పైనా ప్రత్యక్ష, పరోక్ష విమర్శలతో విరుచుకుపడుతున్నారు. తాజాగా ఈటల రాజేందర్ తన నివాసంలో నిర్వహించిన బీజేపీ హుజూరాబాద్ కార్యకర్తల సమావేశంలో పేరు ప్రస్తావించకుండా కేంద్ర మంత్రి, బీజేపీ మాజీ అధ్యక్షుడు బండి సంజయ్ పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. 2023 అసెంబ్లీ ఎన్నికలలో తనను హుజూరాబాద్ నియోజకవర్గం నుంచి ఓడించేందుకు సొంత పార్టీ వారే కుట్రలు పన్నారన్నారు. అప్పట్లో హుజూరాబాద్ నియోజకవర్గంలో బీజేపీకి అసలు క్యాడరేలేదని గుర్తు చేశారు. వారి ప్రయత్నాలు ఫలించి హుజూరాబాద్ నుంచి అప్పట్లో తాను ఓడిపోయాననీ, అయితే ప్రజల మనస్సులను గెలుచుకుని మల్కాజ్ గిరి ఎంపీగా విజయం సాధించాననీ చెప్పుకొచ్చారు. తాను ఎన్నడూ వ్యక్తులను నమ్ముకుని, వారిపై ఆధారపడలేదనీ, ప్రజలను నమ్ముకునే ప్రజాజీవితంలో సాగుతున్నానని చెప్పుకున్న ఈటల.. వారిని కూడా తనకు దూరం చేసేందుకు కుట్రలు పన్నుతున్నారనీ, ఇక ఎంత మాత్రం సహించేది లేదని హెచ్చరించారు.తనపైనా.. తన కుటుంబంపైనా సామాజిక మాధ్యమంలో వ్యతిరేక ప్రచారం చేస్తున్నారన్నారు. తాను పదవుల కోసం వెంపర్లాడలేనీ, వాటి కోసం పార్టీలు మారలేదనీ చెప్పిన ఈటల గతంలో తాను బీఆర్ఎస్ లో ఉన్నప్పుడు కూడా అప్పటి సీఎం కేసీఆర్ కు తన నిర్ణయాలను నిర్మొహమాటంగా చెప్పానని గుర్తు చేశారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలన్నిటినీ హై కమాండ్ దృష్టికి తీసుకువెడుతున్నానని ఈటల చెప్పారు. ఈటల ఎక్కడా నేరుగా బండి సంజయ్ పేరు ప్రస్తావించకపోయినా.. ఆయన విమర్శల దాడి నేరుగా బండిపైనేనని అర్ధమౌతూనే ఉంది. ఎందుకంటే ఇటీవల బండి సంజయ్ కూడా ఈటల టార్గెట్ గా కొన్ని వ్యాఖ్యలు చేశారు. లోక్ సభ ఎన్నికలలో తనకు హుజూరాబాద్ నియోజకవర్గంలో ఓట్లు పడకుండా కుట్ర జరిగిందని రెండు రోజుల కిందట బండి సంజయ్ ఆరోపించారు. బీజేపీలో వర్గాలు ఉండవనీ, ఉండేది ఒకే వర్గం, అది మోడీ వర్గమని బండి రెండు రోజుల కిందట చేసిన వ్యాఖ్యలకు ఇప్పుడు ఈటల బదులిచ్చారని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

# కవ్వాల్ రిజర్వ్ లో రణరంగం.. ఫారెస్ట్ సిబ్బందిపై తిరగబడ్డ ఆదివాసీలు



ఆదిలాబాద్,ఆదిలాబాద్ జిల్లా కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలోని ఇచ్చోడ మండలం సిరిచెల్మ అటవీ ప్రాంతంలో పోడు భూముల వివాదం ఉద్రిక్తతకు దారి తీసింది. అటవీశాఖ అధికారులు, సిబ్బంది అడవుల సంరక్షణ పేరిట పోడు భూముల్లో ప్లాంటేషన్ చేసేందుకు వెళ్లగా కేశవపట్నం గ్రామానికి చెందిన మహిళలు, ముల్తానీలు 50 మంది తిరగబడ్డారు. పత్తి పంట నాటిన మొక్కలను ధ్వంసం చేసి అటవీ సిబ్బంది, పోలీసులపై రాళ్ల దాడికి తెగబడ్డారు.ఎస్ఐతోపాటు తొమ్మిది మందికి గాయాలయ్యాయి. పోలీసు వాహనం కూడా ధ్వంసమైంది. ఉద్రికత్తతో చోటుచేసుకోవడంతో భారీగా పోలీసు బలగాలను మోహరించారు. ఆ ప్రాంతమంతా రణరంగంగా మారింది.వారం రోజులుగా సిరిచెల్మ ఘాట్, జోగిపేట, చెలకగూడ, కేశవపట్నం అటవీ ప్రాంతంలోని 172, 174 కంపార్ట్మెంట్ పరిధిలో మొక్కలు నాటేందుకు అటవీ సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. ఈ నెల 18న జియో టాగింగ్ సర్వే చేసి 19 న పోడు భూముల్లో రైతులు సాగు చేసిన పత్తి మొక్కలు తొలగించిన అటవీ సిబ్బంది మొక్కలు నాటేందుకు ప్రయత్నించగా కొడవళ్లతో నిరసన చేపట్టారు. గొంతు కోసుకుంటామని హెచ్చరించారు. తమ పంట భూములకు పట్టాలు ఇవ్వకపోగా పోలీసులు అటవీ సిబ్బంది కలిసి ప్లాంటేషన్ పేరిట భూములు లాక్కుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అప్పట్లో అడ్డుకున్న ఎనిమిది మందిని పోలీసులు బైండ్ ఓవర్ చేశారు. అటవీ సిబ్బంది వర్సెస్ ముల్తానీలు చెలకగూడ -% సిరిచేల్మా, సడక్ గూడ, కేశవపట్నం ప్రాంతాల్లో ఆదివారం ఉదయం సుమారు 100 మంది పోలీసులతో అటవీ సిబ్బంది ప్లాంటేషన్ చేసేందుకు పకడ్బందీగా వెళ్లారు. పోలీసులు, అటవీ అధికారులపై ముల్తానీలు, మహిళలు రాళ్ల దాడి చేయగా ఫారెస్ట్ సిబ్బంది వెనక్కి పరుగులు తీశారు.అయితే పోలీసులు ముందుకు వెళ్లారు. అటవీ శాఖ , పోలీస్ శాఖ సిబ్బంది పై కర్రలు, రాళ్ల తో ఎదురుదాడి చేయడంతో తొమ్మిది మందికి గాయాలయ్యాయి. కవ్వాల్ రిజర్వ్ పరిధి రణరంగం తలపించింది. ఈ దాడిలో ఇచ్చోడ ఎస్సై పురుషోత్తం చేతికి గాయం కాగా మరో ఇద్దరు పోలీసుల తలకు గాయాలయ్యాయి. వెంటనే వారిని ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఫారెస్ట్ పోలీస్ శాఖకు చెందిన పోలీసు వాహనాలు ధ్వంసమయ్యాయి.గాయాల పాలైన ఫారెస్ట్ సిబ్బందికి ఇచ్చోడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మధ్యాహ్నం వరకు ఇచ్చోడా మండలం సిరి చెల్మ అటవీ ప్రాంతంలోనీ పలు గ్రామాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో అనే భయాందోళనలు నెలకొన్నాయి. ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హుటాహుటిన పోలీసు బలగాలతో అక్కడికి చేరుకొని పరిస్థితిని అదుపు చేశారు.

# ఇండియాలో గుజరాతీ బిలియనీర్లదే ఆధిపత్యం



న్యూఢిల్లీ,భారతదేశ బిలియనీర్లలో గుజరాతీ వ్యాపారవేత్తల ఆధిపత్యం చర్చనీయాంశంగా మారింది. దేశ జనాభాలో కేవలం 5% మాత్రమే ఉన్న గుజరాతీలు, భారత బిలియనీర్లలో సగానికి పైగా వాటాను కలిగి ఉండటం ఆశ్చర్యం కలిగించే విషయం. ఇది గుజరాతీ సమాజం యొక్క ఆర్థిక దృక్పథం, వారి తిరుగులేని పారిశ్రామిక శక్తికి నిదర్శనం. ధీరూభాయ్ అంబానీ వంటి దిగ్గజాల నుండి గౌతమ్ అదానీ వంటి అంతర్జాతీయ సంస్థల అధినేతల వరకు, గుజరాతీ వ్యాపారవేత్తలు భారత ఆర్థిక రంగాన్ని తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారు.

- వ్యాపార సంస్కృతి: గుజరాతీ జీవన విధానంలో అంతర్భాగం

గుజరాత్ ఎప్పటినుంచో వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా నిలిచింది. ఇక్కడి స్థానిక వ్యాపార సంప్రదాయాలు, కుటుంబ వ్యాపారాలపై గల లోతైన అవగాహన, వాటిని వృద్ధి చేయడంలో చూపిన దక్షత గుజరాతీలను ధైర్యవంతులైన, నష్టాలను భరించగల పారిశ్రామికవేత్తలుగా మార్చింది. వారి రక్తంలోనే వ్యాపారం జీర్ణించుకుపోయిందంటే అతిశయోక్తి కాదు. చిన్నప్పటి నుండే వ్యాపార మెళకువలను నేర్చుకోవడం, కాలానుగుణంగా మార్పులకు అనుగుణంగా తమ వ్యూహాలను మార్చుకోవడం వారి విజయానికి ప్రధాన కారణాలు.

- అంతర్జాతీయంగా విస్తరించిన వ్యాపార సామర్థ్యం

గుజరాతీల వ్యాపార సామర్థ్యం దేశీయ మార్కెట్లకే పరిమితం కాలేదు. ప్రపంచవ్యాప్తంగా వలస వెళ్ళిన భారతీయులతో పాటు, గుజరాతీ వ్యాపార సంస్థలు అమెరికా, యూరప్, ఆఫ్రికా, మధ్యప్రాచ్యం వంటి ప్రాంతాల్లో తమదైన ముద్ర వేశాయి. వజ్రాల వ్యాపారం నుండి జౌళి పరిశ్రమ వరకు, ఫార్మా రంగం నుండి మౌలిక సదుపాయాల వరకు, గుజరాతీలు తమ వ్యాపార విస్తరణను ప్రపంచవ్యాప్తంగా కొనసాగించారు. ఇది వారి దూరదృష్టికి, ప్రపంచ మార్కెట్లను అందిపుచ్చుకునే నైపుణ్యానికి నిదర్శనం.

-రాజకీయ అనుసంధానం: వృద్ధికి అదనపు బలం

గుజరాత్‌కు చెందిన ప్రముఖ నేత, ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యాపార వర్గాలతో బలమైన సంబంధాలను కొనసాగిస్తున్న వ్యక్తిగా ప్రసిద్ధి చెందారు. ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుండి ఈ అనుబంధాలు కొనసాగుతున్నాయి. ప్రధాని అయిన తర్వాత అవి మరింత బలోపేతం అయ్యాయి. ఈ సంబంధాలు గుజరాతీ పారిశ్రామికవేత్తలకు కేంద్ర రాజకీయ వ్యవస్థపై ప్రభావం చూపే అవకాశాన్ని కల్పించాయి. వ్యాపార అనుకూల విధానాలు, పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం గుజరాతీ పారిశ్రామికవేత్తల విస్తరణను మరింత వేగవంతం చేశాయి.

-గుజరాతీ విజయ రహస్యం: బహుముఖీన ప్రజ్ఞ

గుజరాతీల విజయాన్ని ఒకే కారకానికి ఆపాదించడం సరైంది కాదు. వారి లోతైన వ్యాపార విజ్ఞానం, కుటుంబ అనుసంధానం, రాజకీయ పరిచయాలు, అంతర్జాతీయ దృష్టికోణం - ఇవన్నీ కలిసి ఒక బలమైన పునాదిని ఏర్పరచాయి. వారిలోని పట్టుదల, రిస్కులను స్వీకరించే తత్వం, కష్టపడే స్వభావం, నూతన ఆవిష్కరణలను అందిపుచ్చుకునే సత్తా వారిని విజయ శిఖరాలకు చేర్చాయి.ఈ ఆధిక్యం దేశానికి ఒక ఆదర్శంగా మారుతోంది. వాణిజ్యపరంగా ఎదగాలనుకునే యువతకు గుజరాతీ వ్యాపారవేత్తలు మార్గదర్శకులుగా నిలుస్తున్నారు. భారత బిలియనీర్లలో గుజరాతీల ప్రాధాన్యత కేవలం గణాంకం మాత్రమే కాదు. అది శ్రమ, సాహసం, వ్యూహాత్మక ఆలోచనల ఫలితం. భారత ఆర్థిక రంగాన్ని మలుస్తున్న ఈ సామాజిక వర్గం ప్రభావం రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉంది.

# జస్టిస్ యశ్వంత్ వర్మ తొలగింపునకు ముహూర్తం ఖరారు?



న్యూఢిల్లీ: కాలిన నోట్ల కట్టల వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మకు పదవి నుంచి ఉద్వాసన పలికే సమయం ఆసన్నమైంది.రేపటి నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. సమావేశాల ప్రారంభానికి ఒక రోజు ముందే జస్టిస్ యశ్వంత్ వర్మను అభిశంసన ద్వారా తొలగించే ప్రక్రియపై 100 మంది పార్లమెంట్ సభ్యులు సంతకాలు పెట్టినట్లు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అధికారికంగా ప్రకటించారు.

ఇంట్లో కాలిన నోట్ల కట్టలు.. విచారణకు సుప్రీం

ఈ ఏడాది మార్చి నెలలో జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో భారీ ఎత్తున కాలిన నోట్ల కట్టలు వెలుగులోకి వచ్చాయి. దీంతో జస్టిస్ వర్మపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇదే అంశంపై సుప్రీం కోర్టు త్రిసభ్య కమిటీతో విచారణ చేపట్టింది. ఈ విచారణలో కాలిన నోట్ల కట్టలు జస్టిస్ యశ్వంత్ వర్మవేనన్న సాక్షులు,ఆధారాలు వెలుగులోకి వచ్చాయి.

అభిశంసన చర్యలు

వీటిని పరిగణలోకి తీసుకున్న అత్యున్నత న్యాయస్థానం నియమించిన త్రిసభ్య కమిటీ సైతం జస్టిస్ వర్మను అభిశంసన ద్వారా తొలగించాలని సిఫారసు చేసింది. త్రిసభ్య కమిటీ నిర్ణయాన్ని తప్పుబట్టిన జస్టిస్‌వర్మ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. కమిటీ ఇచ్చిన నివేదికను రద్దు చేయాలని అత్యున్నత న్యాయ స్థానంలో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. అలాగే తనపై అభిశంసన చర్యలు ప్రారంభించాలంటూ అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా చేసిన సిఫార్సులను సైతం సవాలు చేశారు.

త్రిసభ్య కమిటీ రిపోర్టుపై సవాలు

నోట్ల కట్టల వ్యవహారంలో తన వాదన పూర్తిగా వినకుండానే నివేదిక రూపొందించారని అంతర్గత ఎంక్వైరీ కమిటీ తీరును ఆయన తప్పుపట్టారు. ఈ దర్యాప్తులో లోపాలు ఉన్నాయని స్పష్టం చేశారు. తనకు వ్యతిరేకంగా బలమైన సాక్ష్యాధారాలు కమిటీకి లభించలేదన్నారు.

ఏకమైన అధికార,ప్రతి పక్షాలు

తనను దోషిగా తేల్చాలన్న ముందస్తు వ్యూహంతోనే నివేదిక సిద్ధంగా చేశారని విమర్శించారు. తనపై దర్యాప్తు ప్రక్రియ మొత్తం రాజ్యాంగవిరుద్ధంగా సాగిందని, తన ప్రాథమిక హక్కులు ఉల్లంఘనకు గురయ్యాయని ఆందోళన వ్యక్తంచేశారు. నివేదికపై తాను అధికారికంగా స్పందించకముందే దాన్ని మీడియాకు లీక్ చేశానని, తన ప్రతిష్టను దెబ్బతీయాలన్న కుట్ర జరిగిందని జస్టిస్ వర్మ మండిపడ్డారు. అందుకే ఈ నివేదికను రద్దు చేయాలని అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు. అయినప్పటికీ జస్టిస్ వర్మపై అభిశంసన తీర్మానం ప్రవేశ పెట్టేందుకు అధికార,ప్రతి పక్షాలు ఏకమయ్యాయి.

అభిశంసన తీర్మానం ద్వారా

భారత రాజ్యాంగం ప్రకారం.. అవినీతి ఆరోపణల ఆధారంగా రాష్ట్రపతి ఉత్తర్వు ద్వారా మాత్రమే సుప్రీంకోర్టు న్యాయమూర్తిని పదవి నుండి తొలగించవచ్చు.అటువంటి ఘటనల్లో అభిశంసన తీర్మానాన్ని రాజ్యసభలో కనీసం 50 మంది సభ్యుల మద్దతు లేదంటే లోక్‌సభలో కనీసం 100 మంది సభ్యుల మద్దతు ఉంటేనే ఆమోదిస్తారు. ఈ తీర్మానాన్ని ఆమోదించడానికి సభలోని మూడింట రెండు వంతుల ఎంపీల మద్దతు అవసరం.

మంత్రి కిరణ్ రిజిజు ఏమన్నారంటే?

ఇప్పుడు ఇదే పద్ధతిలో జస్టిస్ వర్మ తొలగింపునకు అధికార,ప్రతిపక్ష లోక్ సభ,రాజ్య సభ సభ్యులు సంతకాలు పెట్టారు. న్యాయవ్యవస్థలో అవినీతి అనేది చాలా సున్నితమైన విషయం. ఈ అంశంపై అన్ని రాజకీయ పార్టీలు ఐక్యంగా ఉన్నాయి. వర్షాకాల సమావేశంలో జస్టిస్ యశ్వంత్ వర్మపై ప్రభుత్వం అభిశంసన తీర్మానాన్ని ప్రవేశ పెట్టనున్నాం' అని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు.

అభిశంసన తీర్మానంలో అనూహ్య పరిణామం

ఈ అభిశంసన తీర్మానంలో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. పార్లమెంటు సమావేశాల్లో బీజేపీ, కాంగ్రెస్‌లు పరస్పరం విభేదిస్తుంటాయి. కానీ న్యాయవ్యవస్థలో అవినీతి వంటి సున్నితమైన అంశంపై పార్టీలకు అతీతంగా స్పందించడం, ప్రజాస్వామ్యానికి మద్దతుగా నిలుస్తూ..

# ప్రధాని మోడీ విదేశీ పర్యటనల లెక్కే వేరప్పా!



న్యూఢిల్లీ,సాధారణంగా దేశ ప్రధానిగా ఉన్న వారు విదేశీ పర్యటనలు చేస్తుంటారు. అదేమీ తప్పు కూడా కాదు. కానీ.. అదే పనిగా విదేశీ పర్యటనలు చేసే ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ దేశ చరిత్రలో నిలుస్తారు. ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రిగా వ్యవహరిస్తున్న ఆయన గతాన్ని చూస్తే.. అప్పుడప్పుడు అదే పనిగా విదేశీ పర్యటనల్ని చేస్తుండటం కనిపిస్తుంది. 2014లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటివరకు ఆయన 90 విదేశీ పర్యటనలు చేశారు. మొత్తంగా 78 దేశాల్ని పర్యటించారు.భారత దేశ చరిత్రలో అత్యధిక దేశాల్లో పర్యటించిన ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ నిలుస్తారు. అత్యధికంగా అమెరికాను ఈ పదకొండేళ్ల సమయంలో పదిసార్లు పర్యటించటం విశేషం. ఆ తర్వాతి స్థానంలో ఫ్రాన్స్ (8సార్లు) వెళ్లారు. ఇప్పటివరకు 7సార్లు జపాన్.. రష్యా.. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ను సందర్శించారు. జర్మనీని ఆరుసార్లు.. చైనా.. నేపాల్.. సింగపూర్ దేశాల్ని ఐదుసార్లు.. బ్రెజిల్.. శ్రీలంక దేశాల్ని నాలుగుసార్లు పర్యటించారు.భూటాన్.. ఇండోనేషియా.. సౌదీ.. దక్షిణాఫ్రికా..థాయిలాండ్.. యూకే.. ఉజ్జెకిస్తాన్ దేశాల్ని మూడుసార్లు పర్యటించగా.. ఆఫ్ఘనిస్తాన్ , అర్జెంటీనా , ఆస్ట్రేలియా , బంగ్లాదేశ్ , కెనడా , ఇటలీ , కజకిస్తాన్ , లావోస్ , కిర్గిజ్స్తాన్ , మలేషియా , మాల్దీవులు , మారిషస్ , మయన్మార్ , ఖతార్ , దక్షిణ కొరియా , స్విట్జర్లాండ్ దేశాల్ని రెండుసార్లు చొప్పున పర్యటించారు. ఇవి కాకుండా మరో 44 దేశాల్ని ఒక్కసారి చొప్పున పర్యటించిన రికార్డు మోడీ సొంతం.అంతెందుకు ఈ నెల 2 నుంచి 9 వరకు ఐదు (ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియా) దేశాల్లో పర్యటించిన సంగతి తెలిసిందే. పదకొండేళ్లు ప్రధానిగా ఉన్న మోడీ.. తాను చేసిన సుదీర్ఘ విదేశీ పర్యటనల్లో ఇదొకటిగా నిలిచింది. ఈ టూర్ లో ఆయన రెండు ఖండాల్ని సందర్శించారు. ప్రధాని హోదాలో మోడీ ఒకే పర్యటనలో ఐదు దేశాల్ని పర్యటించిన రెండో సందర్భంగా ఈ టూర్ ను చెప్పాలి. 2015 జులైలోనూ ఎనిమిది రోజుల్లో ఆరు దేశాల్లో పర్యటించిన రికార్డు ఉంది.ఈ జులైలోనూ ఆయన 8 రోజుల ఫారిన్ టూర్ ముగించుకొని వచ్చిన 2 వారాల్లోనే మరోసారి 3 రోజుల పాటు (జులై 23 - జులై 26) యూకే.. మాల్దీవుల పర్యటనకు మోడీ వెళ్లేందుకు వీలుగా షెడ్యూల్ సిద్దమైంది. స్వల్ప వ్యవధిలోనే బ్యాక్ టు బ్యాక్ ఫారిన్ టూర్లు వేస్తున్నప్రధానిగా మోడీనే కనిపిస్తారు. ఆసక్తికరమైన మరో అంశాన్ని ఇక్కడ ప్రస్తావించాలి. ఈ నెలాఖరులో యూకే.. మాల్దీవులకు వెళ్లి వచ్చిన కొద్ది రోజులకే జపాన్.. చైనా.. మలేషియా..సౌతాఫ్రికా.. నార్వే దేశాలకు సంబందించిన ఫారిన్ టూర్లు ఇప్పటికే షెడ్యూల్ అయి ఉన్నాయి. ఏమైనా.. ఇంత భారీగా విదేశీ పర్యటనలు చేసిన దేశ ప్రధాని మోడీ రికార్డును మాత్రం సమీప భవిష్యత్తులో బ్రేక్ చేయటం సాధ్యం కాదనే చెప్పాలి.

## ఉరేసుకుని గురుకుల విద్యార్థి ఆత్మహత్య

నిజామాబాద్,ఆర్మూర్ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం (బైపిసి) చదువుతున్న విద్యార్థి గడ్డం సంతోష్ శనివారం చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందాడు. కామారెడ్డి జిల్లా, నిజాంసాగర్ మండలం, ఆరేపల్లి గ్రామానికి చెందిన సంతోష్ ఉదయం కళాశాల ఆవరణలో నిర్వహించిన వ్యాయామంలో పాల్గొన్నాడు. కళాశాలకు వెళ్లడానికి స్నానం చేసి వస్తానని స్నేహితులతో చెప్పి టవల్ తీసుకుని కళాశాల గోడ దూకి కళాశాల గ్రౌండ్

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com